## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 17 జనవరి 2025 | పేజీలు-22

# ప్రతి నిరుపేదకు సంక్షేమం





### రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించాలి

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి16**

నిరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ దామోదర రాజనర్సింహ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ప్రత్యేక అధికారి రవి, జిల్లా శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, - మిగతా2లో

## నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన
- కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది, సంగారెడ్డి లలో ప్రభుత్వ పథకాల సర్వే పరిశీలించిన ప్రత్యేక అధికారిణి
- నాలుగు పథకాలు అసలైన లబ్ధి దారునికి అందించడమే ప్రధాన లక్ష్యం
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



## నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

- అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు
- విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది
- రామాయణపేట మున్సిపాలిటీ,కట్ర్యాలలిగ్రామంలో సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



# ప్రతి నిరుపేదకు సంక్షేమం

-మొదటిపేజీ తరువాయి

డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూలంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయేందిర బోయి,, బదావత్ సంతోష్, ఆదర్శ్ సురభి,బి.ఎం. సంతోష్, ఆయా జిల్లాల ఆదనవు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు.పథకాల అమలు లో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో ఎమ్మెల్యేలు, ఇందిరమ్మ కమిటీలను బాఘస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార లోప%శీ%, సమన్వయం లోప%శీ% ఉండకూడదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పథకాలను అమలు చేయాలన్నారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో జరిగే గ్రామ సభల్లో తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా రెండు, మూడు గ్రామాలలో పాల్గొంటామని ఆయన తెలిపారు. ఐదు రోజుల కార్యక్రమ సమాచారం నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యే లకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్న వారికి పథకాల వర్తింపు పై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో నాలుగైదు గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటే అవగాహన వస్తుందన్నారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొనడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గ్రామాల వారిగా ఎంత మంది లబ్ధిదారులు, ఎన్ని నిధులు మంజూరు అయ్యాయో గణంకాల తో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు ఇస్తే ఆయా గ్రామాల్లో వాళ్ళు పర్యటించిన సమయంలో ఆయా గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిధులు ప్రభుత్వం ఎన్ని కేటాయించింది అని ప్రజలకు చెప్పే ఆస్కారం ఉంటుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు లోపాలు లేకుండా పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.లబ్దిదారుల ఎంపిక కు క్షేత్ర పరిశీలన,గ్రామ సభలు .నిర్వహణ అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగాలని, అర్హులు మిస్ కావొద్దన్నారు. ఆన్ లైన్ లో టిక్ చేయకపోవడం వల్ల అర్హులు కాకుండా పోతున్నారని ఆయన చెప్పారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిశితంగా సర్వే చేయాలని సూచించారు.గూగుల్ మ్యాపింగ్ ద్వారా సర్వే చేస్తున్నారా లేదా అని మంత్రి ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏమి చేయ వద్దని తెలిపారు. కొత్త పథకాల అమలు లో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలంలోని ఓ గ్రామంలో రేషన్ కార్డుల దరకాస్తులలో వ్యత్యాసం వచ్చిందని మంత్రి ఉదహరిస్తూ చెప్పారు. నాలుగు పథకాలలో ఎక్కడా కూడా ల్యాప్స్ లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో సభలు పెట్టేముందు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో ఒక రోజు ముందే టామ్ టామ్ వేయించి గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీలను, గ్రామైక్య మహిళా సంఘాలను భాగస్వాములు చేయాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు ఆత్మీయ భరోసా ఒక గొప్ప పథక%శీ% అని తెలిపారు. ఆ పథకం వర్తించని వారు నిరాశ చెందకుండా వారిని ఉపాధి పనికి వెళ్లాలని సూచించి, మరోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం గురించి ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అలాగే సొంత స్థలం లేని వారికి మలి దఫా లో ఇళ్ళు వస్తాయని జాగా లేని నిరుపేదలకు సర్ది చెప్పాలన్నారు. కొత్త పథకాల అమలులో అర్హుల ఎంపిక సమర్థవంతంగా జరగాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కోరారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారికి కూడా ప్రభుత్వ పథకాల వర్తింపులో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిగిన చోటే స్క్రూటినీ కూడా అక్కడే చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. ఇండ్లు ఉన్నవారిని అర్హుల జాబితా నుంచి వెంటనే తొలగించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ఉన్న పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వం తో చర్చించి జూరాలకు 5 టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరారు. జర్నలిస్టులు కూడా ఇందిరమ్మ ఇండ్లను అడుగుతున్నారని ఒకసారి పరిశీలించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచు కుళ్ళ రాజేష్ రెడ్డి కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో టెక్నికల్, ప్రాక్టికల్ సమస్యలు తలెత్తుతున్నాయని, క్షేత్రస్థాయి లో ఫిల్టర్ చేసిన జాబితాను గ్రామ సభలో పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. ఎస్సి నియోజకవర్గంలో ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రులను కోరారు.

## నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

**మెదక్ (ప్రజాజ్యోతి )16 జనవరి :** జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్మాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు రామాయంపేట మండలం కాట్రయల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు.లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

**సంగారెడ్డి, జనవరి 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డులు అందజేయనున్నట్లు సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది మండలం ,చిమ్మాపూర్, సంగారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీలో రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి వివిధ పథకాల అమలు కోసం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరిచందన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. మొదటి విడత లో ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్వే లో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు వార్డు సభలలో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. నేటి నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలు అసలైన లబ్ధి దారునికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేంగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను ,క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓరవీందర్ రెడ్డి , తహసీల్దార్ విజయలక్ష్మి , ఎంపీడీఓ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి



జగదేవపూర్ :జనవరి16(ప్రజాజ్యోతి)

తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, తెలంగాణ కళాకారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన దోమ పోచయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమకారిణి దోమ చంద్రకళ భర్త పోచయ్య మృతి బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో చంద్రకళ కీలక పాత్ర పోషించడానికి పోచయ్య కారణం అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్ద యాదగిరి, రాజు, పెరిక సునీత, లావణ్య, అరుణ, లలిత తదితరులు ఉన్నారు.

## విశ్వ సముద్ర గ్రూప్ ఎండీగా శివదత్ దాస్

**- వైస్ చైర్పర్సన్ గా లక్ష్మీ ప్రియదర్శిని చింతా**



ముషీరాబాద్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :

హైదరాబాద్ కు చెందిన 3 బిలియన్ యూఎస్ డాలర్ల సమ్మేళనం విశ్వ సముద్ర గ్రూప్, దాని ప్రమోటర్ చైర్మన్ చింతా శశిధర్ నేతృత్వంలో గ్రూప్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఎండీగా శివదత్ దాస్, వైస్ చైర్పర్సన్ గా గణిత శాస్త్రజ్ఞురాలు లక్ష్మీ ప్రియదర్శిని చింతా లను నియమించినట్లు విశ్వ సముద్ర గ్రూప్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేస్తున్న శివదత్ గత కొన్ని సం.లుగా గ్రూపులో భాగంగా ఉన్నారని తెలిపారు. ఎఫ్.సీ.ఐ.సి.ఐ జాతీయ కార్యనిర్వాహక సభ్యుడిగా ఆయన గతంలో యునైటెడ్ స్పిరిట్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, భారతీ ఆక్సా లైఫ్ ఇన్సూరెన్స్, టాటాఏఐఏ, రిలయన్స్ క్యాపిటల్, పాటిల్ హెల్త్కేర్ వంటి సంస్థలతో కలిసి తన సొంత స్టార్ట్-అప్ ఎకో సిస్టమ్ తో పాటు ప్రారంభ పెట్టుబడిదారుగా పనిచేశారని తెలిపారు. స్విగ్గీ క్యాప్ టేబుల్ ప్రీ-ఐపిఓలో పెట్టు బడిదారులలో శివదత్ కూడా ఒకరని అన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రజాపాలనలో వర్గాలన్నిటికీ సమన్యాయం**
**- దోపిడి విధానానికి స్వస్తి**
**- బి ఆర్ ఎస్ గగ్గోలులో అర్థం లేదు**
**- 26 న పథకాల అమలుకు సి ఎం శ్రీకారం**
**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



కొల్చారం (ప్రజాజ్యోతి )

ప్రజా పాలనలో దోపిడి విధానానికి స్వస్తి పలికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఈనెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నాడు జిల్లాలోని కొల్చారం మండలం పరిధి రంగంపేటలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి లతో కలిసి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో పాల్పడ్డ అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని సదుద్దేశంతో జిల్లా అధికార యంత్రాంగానికి అర్హుల ఎంపిక విధానాన్ని ప్రభుత్వం అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. 10 ఏళ్ల పాటు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ రైతులకు నిరుపేదల పేరిట పథకాలను ప్రవేశ పెడుతూ అక్రమంగా వేల కోట్లు సంపాదించుకున్న నాయకులు ప్రభుత్వం పతకాలు అమలు చేస్తుంటే రైతులకు అన్యాయం చేస్తుందని బి ఆర్ ఎస్ ఆరోపిస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రుణమాఫీ, అభయ హస్తం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్తు వంటి పథకాల అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేసి అమలుకు శ్రీకారం చుట్టడం అభినంద నియమన్నారు. పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ సేవ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే గత పది ఏళ్లలో నిరుపేదలను బి ఆర్ ఏస్ పార్టీ గుర్తించకుండా విస్మరించిందని వ్యాఖ్యానించారు. రేవంతు ప్రజాపాలనలో రేషన్ కార్డుల మంజూరు తో పాటు ప్రతి గ్రామంలో అన్ని కుల, మతాల కతీతంగా అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర విద్యను అభ్యసించే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నడుం బిగించారని జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బండి సుజాత రమేష్, మాదవి శ్రీశైలం, భాద్య,మాజీ సొసైటీ చైర్మన్ వంజరి మల్లేశం,అంజగౌడ్, దుర్గేష్, రవీందర్ గౌడ్, గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి,మల్లేశం తదితరులు ఉన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం

**- నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయ్ పాల్ రెడ్డి.**



నారాయణఖేడ్:

క్రీడలలో గెలుపోటములు సహజమని ఎవరు కూడా దానికి సీరియస్ గా తీసుకోవద్దని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ మైదానంలో మోడీ కప్ సీజన్2 లో క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గెలుపొందిన క్రీడాకారుల ను బహుమతులను ప్రధాన చేశారు. మొదటి బహుమతి గాను రూ .55555 రెండవ బహుమతి రూ.25555 అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడలు ఆడాలి, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిస్తే పొంగిపోవద్దని ఓటమిపాలైతే కృంగిపోద్దని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం ఎంతో అవసరమని వారన్నారు. క్రీడల్లో గెలుపొందిన మొదటి విజేతగా నిలిచిన బిఎస్ వీర్ శెట్టి టీంమ్ నీ మరియు రెండో బహుమతి నిలిచిన వినయ్ టీంమ్ ని సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, స్థానిక ఎస్సై శ్రీశైలం, బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిఎస్ విరిశెట్టి. కౌన్సిలర్లు సద్దాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, న్యాయవాది బసవరాజ్, పతీరీ రామకృష్ణ, విలాస్ రావు, కాంగ్రెస్ యువ నాయకులు బియస్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా దేవాలయాల అభివృద్ధి

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: సిఐ చంద్ర శేఖర్

**- ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 16 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ ప్రధాన జాతీయ రహదారిపై నారాయణపేట ఎక్స్ రోడ్ వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మఖ్తల్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది హెల్మెట్ వినియోగించిన ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సిఐ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారించే ఉద్దేశంతో ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్క వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం



చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణం రాజ్, శివశంకర్,పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ గృహకల్ప కాలనీలో రోడ్లు, చెత్త, దోమల, నివారణ త్రాగునీరు, సమస్యలను వెంటనే తీర్చాలి

**- మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను వినతిపత్రం ఇస్తున్న రామచంద్రనాయక్ కాలనీ వాసులు**

**కుత్బుల్లాపూర్ జనవరి 16(ప్రజా జ్యోతి )**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 31, 32 లో గత మూడు ,నాలుగు, సంవత్సరములుగా డ్రైనేజీ పైపులు ఏళ్ల కోసం రోడ్డు తవ్వి పైపులైన్లు పూడ్చి సిసి రోడ్లు వేయడం మానేశారు. మరి సిసి రోడ్ల కోసం కేటాయించినటువంటి ప్రజా డబ్బు ఏమైనట్టు రోడ్డు ఎందుకు ఇయ్యలేదు. 32వ డివిజన్ డ్రైనేజీ కోసం 20 ఫీట్ల లోతు 40 ఫీట్ల వెడల్పు 50 ఫీట్ల పొడవు రోడ్డు తొవ్వి దాదాపు నాలుగు నెలలు అయిపోయిన ఇంతవరకు అటువైపు కాంట్రాక్టర్ గాని అధికారులు గానీ ప్రజలను ఓటేసి గెలిపించిన పాలకులు గానీ కనీసం కన్నీటి చూడలేదు. దాదాపు 12 వేల జనాభా నివాసం ఉంటున్నటువంటి కాలనీలో ఉన్నటువంటి రోడ్డు ప్రజానీకానికి రావడానికి కనీసం నడవడానికి కూడా దారి లేదు ఎమర్జెన్సీ అత్యవసర పరిస్థితుల్లో 108 గాని ఫైర్ ఆక్సిడెంట్ అయితే అందరూ కాళీ బూడిద అవ్వాల్సిందే కానీ అటువైపు ఫైర్ ఇంజన్ కూడా రావడానికి కనీసం వీల్లేదు. అంబేద్కర్ స్టాచ్యూ నుండి కింద తురకచెరువు 55 బ్లాక్ వరకు డ్రైనేజీ పైపులను కోసం తవ్వుతున్నారు. 55 బ్లాక్ నుండి సాయిబాబా గుడి ముందల భాగము రోడ్డు 49 బ్లాక్ వరకు డ్రైనేజీ రెండు సంవత్సరములు కావస్తున్నా ఇంతవరకు సిసి రోడ్డు వేయకపోవడం వల్ల కనీసం నడవడానికి కూడా దారి లేకుండా ఉంది చెత్త బండి దోమల్లో మందు కొట్టడానికి కూడా ఆస్కారం లేకుండా పోయింది . త్రాగునీరు అయితే చాలీచాలని త్రాగునీరు గత ఐదారు



సంవత్సరంలుగా ఇదే కష్టాలు అనుభవిస్తున్నారు. అంటే ఒకసారి అధికారులు ప్రజలు ఆలోచన చేయవలసిన విషయం. ఇప్పటికైనా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద , మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలగోపాల్ రెడ్డి , కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి గారు, 31వ డివిజన్ కార్పొరేటర్ అయితే ఎవరో కూడా ప్రజలకు తెలియదు అంటే ఒకసారి ఆలోచన చేయాలి, ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు వీటి పైన వెంటనే చర్య తీసుకొని సద్దరు కాంట్రాక్టర్ను రద్దుచేసి ఇతర కాంట్రాక్టర్ ను పిలిపించి వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలు అనేకమై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ , ఛాంబర్ ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాపాక రమేష్, మార్తమ్మ, వెంకటరమణ, అంకిరెడ్డి ఎల్లారెడ్డి, గణేష్ మధు, మల్లేష్ సత్యనారాయణ తోలుకుంట్రి, తదితరులు పాల్గొన్నారు.

## యం ఆర్ పి యస్ జెండా ఆవిష్కరణ

**మర్కూక్ జనవరి 16(ప్రజాజ్యోతి)**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం దామరకుంట గ్రామం లో MRPS జెండా ఆవిష్కరణ కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా వచ్చినటువంటి MEF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ MSP రాష్ట్ర సీనియర్ నాయకులు మైస రాములు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కీలక దశకు చేరుకున్న సందర్భంగా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఎస్సి వర్గీకరణ సాధించుకోవడానికి ముందు వరుసలో ఉండాలని వారు అన్నారు. ఈ సమావేశానికి MRPS జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు మాదిగ మరియు MRPS గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్ మాదిగ మరియు MRPS మార్కుక్ మండలం ఇంచార్జి బొమ్మని మహేష్ మాదిగ MRPS మార్కుక్ మండలం అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ మండల అధికార ప్రతినిధి బక్కోళ్ల శరత్ బాబు మాదిగ ఉపాధ్యక్షులు మరిగళ్ళ ప్రసాద్ మాదిగ మరియు MRPS సీనియర్ నాయకులు మొండి బిక్షపతి మాదిగ జాలని యాదగిరి మాదిగ చాట్లపల్లి చిన్ని కృష్ణ మాదిగ కర్రోళ్ల నర్సింలు మాదిగ చాట్లపల్లి సత్యం మాదిగ జాలని కరుణాకర్ మాదిగ లు హాజరయ్యారు. ఈ సమావేశం MRPS గ్రామ అధ్యక్షుడు న్యాలపల్లి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీపీసీఎల్ కాంట్రాక్టును దక్కించుకున్న లూబీ ఇండస్ట్రీస్




**ముషీరాబాద్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**

దేశంలో విద్యుత్ వాహనాల(ఈవీ) మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే దిశగా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) దేశ వ్యాప్తంగా 1,400 ఫాస్ట్ డీసీ ఛార్జర్లను తయారు చేయడానికి, సరఫరా చేయడానికి, ఇన్‌స్టాల్ చేయడానికి, కమిషన్ చేయడానికి ప్రధాన కాంట్రాక్టును లూబీ ఇండస్ట్రీస్‌కు ఇచ్చిందని బీపీ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం బలమైన, స్వయం సమృద్ధ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్ వర్క్ ను నిర్మించడానికి మన దేశం చేస్తున్న ప్రయత్నాలలో ఒక కీలక మైలురాయి అని పేర్కొన్నారు. లూబీ ఇండస్ట్రీస్ దేశం అంతటా బీసీపీఎల్ రిటైల్ అవుట్ లెట్లకు 60 కిలోవాట్ల ఫాస్ట్ ఛార్జర్లను అందిస్తుందని తెలిపారు. ఇవి ఈవీ వినియోగదారులకు అంతరాయం లేని, నమ్మదగిన ఛార్జింగ్ అందిస్తాయన్నారు. దేశంలో ప్రతియేటా ఏర్పాటుచేసే మొత్తం డీసీ ఛార్జర్లలో గణనీయమైన వాటా ఈ వ్యూహాత్మక ప్రాజెక్టుకే దక్కుతుందన్నారు. ఇది విద్యుత్ వాహనాల కొనుగోళ్ల వేగవంతం కావడానికి, స్థిరమైన మొబిలిటీని ప్రోత్సహించడానికి సహాయ పడుతుందని అన్నారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 16**

అక్క పెళ్లి కోసం చేసిన అప్పును ఎలా తీర్చాలని మనోవేదనకు గురై యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన పల్లె బిక్షపతి కుమారుడు పల్లె కృష్ణ 23 సం, వ్యవసాయం, సెంట్రింగ్ పని కి వెళ్ళేవాడు గత సంవత్సరం అక్క పెళ్లి కోసం తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర అప్పులు తెచ్చాడు. అప్పులు తిరిగి చెల్లించాలన్న ఉద్దేశంతో వ్యవసాయం చేయాలని మరికొంచెం అప్పులు వెచ్చించి పొలంలో బోరు వేయగా అది ఫెయిల్ కావడంతో కృష్ణ గత కొన్ని రోజులుగా మనోవేదనకు గురయ్యాడు . దీంతో గురువారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లిన కృష్ణ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణ చిన్న వయసులో అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రతిఒక్క వాహనదారులు నియమాలను పాటించాలి




**జహీరాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన మహీంద్రా అండ్ మహీంద్ర ప్యాక్టరి వద్ద గురువారం సాయంత్రం 36వ జాతీయ రోడ్డు భద్రత మసోత్సవా బాగంగా దెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది మహిద్ర అండ్ మహిద్రా ప్యాక్టరి సిబ్బందికి రోడ్డు భద్రత అవగాహన కల్పించారు. కరపత్రాలు ఇస్తూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చూచించరు.వాహనలు జాతీయ రహదారి పై ఎలాంటి ప్రమాదలు, వాహనాల మరమ్మతులు ఉంటే ఎన్ఏహ్ఏఐ హెల్ప్ లైన్ నెంబర్ 1033 కాల్ చేసి వారి సహాయం పొందవచ్చు అని చూచించరు. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది మరియు మహిద్రా అండ్ మహిద్ర ప్యాక్టరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పార్లమెంటేరియన్ మచ్చలేని రాజకీయ నాయకుడు జైపాల్ రెడ్డి :



**కొడంగల్ జనవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :**

రాష్ట్ర దేశ రాజకీయాల్లో స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి మచ్చలేని వ్యక్తిగా ఎదిగి ప్రజాసేవలు చేశారని కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం జైపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ జైపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. రాజకీయంలో మచ్చలేని మనిషిగా ఆయన చాతుర్యాన్ని, ప్రతి భాపాటవాలను గుర్తిస్తూ ఉత్తమ పార్లమెం టేరియన్ అవార్డును సొంతం చేసుకున్నాడని కొనియాడారు. పాలమూరు వలసలని పార్లమెంట్ లో వినిపించిన నాయకుడు జైపాల్ రెడ్డిని అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో సేవాలాల్ బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు కౌన్సిలర్ శంకర్ నాయక్ రెడ్య నాయక్ దత్తు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్ శంకర్ నాయక్ దేశ్య నాయక్ ఏఎంసి డైరెక్టర్ శేవ్య నాయక్ సుభాష్ నాయుడు సేవాలాల్ బంజారా కొడంగల్ మండల కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# శివపార్వతుల కళ్యాణం రమనీయం





- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు
- భోగ మహేశ్వరం వద్ద అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

**నాగర్ కర్నూల్ జనవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

గురువారం తెల్లవారుజామున శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున భోగ మహేశ్వరం వద్ద శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భోగ మహేశ్వరం వద్ద భక్తులు వేలాదిగా తరలివచ్చి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి తరించారు. భోగ మహేశ్వరం వద్ద శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల సేవార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని చైర్మన్ మాధవరెడ్డి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రతి సంవత్సరం జనవరి 15 నుంచి 22వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. అదేవిధంగా భక్తులు కుల మతాలకు ప్రతి కగా రంగాపూర్ గ్రామంలో వెలిసిన రెండు పుణ్యక్షేత్రాలు ఆయన నిరంజన్ షావలి దర్గా 17 ఉర్స్ , 15వ తేదీ నుండి శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు నల్లమల్ల ప్రాంతం నుండి భక్తులు కుల మతాలకు అతీతంగా ఈ రెండు పుణ్యక్షేత్రాలు సందర్శించి తమ మొక్కుబడులను తీర్చుకొని ఈ ప్రాంత ప్రజలు కుల మతాలకు ప్రతిగగా నిలుస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలవడం ఆనవాయితీ. అదేవిధంగా అచ్చంపేట డిపో నుండి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు అచ్చంపేట ఆర్టీసీ డిఎం పేర్కొన్నారు .ఈ కళ్యాణ మహోత్సవంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర క్షేత్రం చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా జ్యోతిర్లింగ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ సేవకు ఉపయోగపడాలి
- కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గంలోని ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వందల మంది భక్తుల మధ్య అత్యంత వైభవోపేతంగా గురువారం ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల నాగేశ్వరరావును కమిటీ సభ్యులు సురువు వెంకట్రావు, గంట విద్యాసాగర్, రంగా భాస్కర్ గౌడ్, కృష్ణ, ఏంబరి శ్రీకాంత్ ముదిరాజ్, శారద శ్రీనివాస్, మరియు ఆలయ ప్రధాన అధ్యక్షులు కె గోపాల్ శర్మ వీరందరినీ అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ సేవకు ఉపయోగపడాలని పేర్కొన్నారు. ఆలయ కమిటీల్లో అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వవద్దని సూచించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. విదేశీ పెట్టుబడుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సాదు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకోబడిన బీజేపీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులకు సన్మానం

**పరిగి, జనవరి 16 (ప్రజాజ్యోతి):**



భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండలింటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నుకోబడిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులకు సన్మాన కార్యక్రమంను గురువారం పరిగి పట్టణం ఎస్వీగార్డెన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, రాష్ట్ర బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, యాదయ్య, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్, అదేవిధంగా సమావేశంలో సన్మాన గ్రహీతలు పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి బాలకృష్ణారెడ్డి, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షులు మల్లేష్, కుల్కచర్ల మండల అధ్యక్షులు వెంకటేష్, చౌడపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నర్సింలు వివిధ మండల అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ అనసూయ, శ్రీశైలం, కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న భూములకే రైతు భరోసా

- మైనింగ్ తవ్వకాలు చేపట్టిన భూములకు రైతు భరోసా కట్
- ప్రత్యేక బృంధాలతో సర్వే చేసిన అధికారులు
- ఈనెల 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు
- నాపరాతి గనుల ప్రాంతాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**తాండూర్ జనవరి 16 ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులకు పెట్టుబడి సహాయంగా అందజేసే రైతు భరోసా డబ్బులను సాగులో ఉన్న వ్యవసాయ భూములకే అందిస్తామని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వెల్లడించారు. గురువారం రోజు తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ పూర్ గ్రామ శివారులోని నాపరాతి నిక్షేపాలు ఉన్న ప్రాంతాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సాగు చేయని భూములను ప్రత్యేకంగా గుర్తించెందుకు గాను వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల తో సంయుక్తం గా ఐదు కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదివరకే భూములలో నా పర్తి తవ్వకాలు జరిపిన భూములను గుర్తించేదుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. నాపరాతి తవ్వకాలతోపాటు ఇతర తవ్వకాలు జరిపి బీడువారిన భూములను గుర్తించడం కోసం ఇట్టి బృందాలు పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పంటలు పండించేందుకు సాగు చేయని భూములను గుర్తించాలన్నారు. ఇట్ ఈజ్ సర్వే కార్యక్రమాలు ఈనెల 20 వరకు పూర్తి చేసేందుకు నిర్ణయించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శ్రావణ్ ,శివకుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# దశరథ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దశరథ మృతి
- మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**యాచారం, జనవరి 16 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొండాపురం దశరథ గురువారం మృతి చెందారు. దీంతో స్థానిక నాయకుల ద్వారా దశరథ మరణించారన్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడారు. దశరథ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటు అన్నారు. దశరథ మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం దురదృష్టం అన్నారు. పార్టీకి క్రియాశీలకంగా ఎన్నో సేవలు అందిస్తూ పార్టీ అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యపరిచి కుటుంబానికి ఆదరణగా ఉండేలా కుటుంబీకులకు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. పలువురు నాయకులు వెంకటేశ్వర్లు వెంటనున్నారు.

# బిజెపి బలోపేతానికి నిరంతరం పాటుపడాలి



- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- బిజెపి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన అనంత్ రెడ్డి



**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):**

బిజెపి బలోపేతానికి నిరంతరం పాటుపడాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గురువారం చేవెళ్ల నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన అత్తెలి అనంత్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాసంవెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొక్కా నరసింహా రెడ్డిని సేవెళ్ళ మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అనంత్ రెడ్డి కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడాలని సూచించారు. పార్టీలో ఉన్న అందరి కలుపుకుని పార్టీ కోసం పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శర్వలింగం, మాజీ మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, చాకలి శీను, శంకర్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి విజయసింహారెడ్డి బాల్రెడ్డి ప్రవీణ్ రెడ్డి మహేందర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా ఫీల్డ్ సర్వే పై సూచన, క్షేత్రస్థాయి పరిశీలన చేసిన తహసీల్దార్



**కొడంగల్ జనవరి 16 ప్రజా జ్యోతి న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే రైతుభరోసా కి సంబంధించిన ఫీల్డ్ వర్క్ పై గురువారం కొడంగల్, దుద్యాల మండలాల తహసీల్దార్ లు విజయ్ కుమార్, కిషన్ నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ లు వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ సూచనల మేరకు తహసీల్దార్ లు వ్యవసాయ అధికారులు సమాలోచనలు చేశారు. గ్రామాల్లో సర్వేనంబర్ ల ఆధారంగా సాగుభూముల వివరాలు, సాగు చేసే పంటల వివరాలు,ప్రతిరైతు పొలానికి వెళ్ళి వివరాలు సేకరించాలని సూచనలు చేశారు. అనంతరం తాసిల్దార్ విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు హిమబిందు,పూజ, డిప్యూటీ తహసీల్దార్ వీరేష్, ఏఈఓ లు జ్యోతి, మాణికేశ్వరీ, భావన, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందాలి:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల జనవరి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు ఇటిక్యాల మండలం లోని షేక్ పల్లె,ఇటిక్యాల,కోదండపురం గ్రామ పంచాయతీలో గురువారం పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన నాపెడ్ కంపోస్టు పెట్టు-18 వేల రూపాయలతో, పశువుల షెడ్-86000 వేలు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ - 25 వేల వ్యయంతో నిర్మించిన పనులను ఆయన పరిశీలించారు. డిసెంబర్ మాసం నుండి మార్చ్ మాసంతం వరకు ఐదు నెలల యాక్షన్ ప్లాన్ క్రింద చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గల జాబ్ కార్డ్ హోల్డర్లు, ఐదు ఎకరాల కన్నా తక్కువగా ఉండి పశువులు ఉన్న రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులు ఇట్టి పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శివ జ్యోతి, పిఏ లు లావణ్య, హసన్, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ ఏలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్ గా నారాయణ ముదిరాజ్

**అందోలు, జనవరి16 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్ గా అందోల్ మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బానిస నారాయణ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యప్ప సురేష్ నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భం గా నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర అధ్యక్షులు, నన్ను రాష్ట్ర కన్వీనర్ గా నియమించిన ందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ముదిరాజు జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. ముదిరాజూలను బిసి-డి నుంచి బిసి-ఏ లోకి మార్చేందుకు సంక్షేమ సమితి పోరాడుతుందన్నారు. గుంట భూమిలేని ప్రతి ఒక్కరికి రైతు బీమా వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజు సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ సమితి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు.

## అజ్మీర్ దర్గాను దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు సోహెల్



**జహీరాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల తుమ్మన్ పల్లి గ్రామ నివాసులు రాజస్థాన్ ఉన్న ఖ్వాజా మొయిన్ -ఉద్- దిన్ చిష్టీ, అజ్మీర్ షరీఫ్ యొక్క దర్గా, ఖ్వాజా మొయిన్-ఉద్-దిన్ చిష్టీ యొక్క పవిత్ర దర్గాను దీనిని అన్ని కులాల నుండి కోట్లాది మంది భక్తులైన యాత్రికులు సందర్శిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా కోరికలు తీర్చుకోవ డానికి మరియు కోరిక తీర్చుడానికి ఇక్కడికి వచ్చిన వారు లంగర్ (భండారా) నియాజ్, పువ్వులు,చాదర్లు సమర్పించిన మహమ్మద్ సోహెల్ గురువారము తమ స్నేహితులతో నాయకులతో కలిసి దర్శించుకున్నారు. తమ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మాజీ మంత్రి హరీష్ రావు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆరోగ్యంతో బాగుండాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థించారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**బాలానగర్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని అయ్యప్పస్వామి దివ్యక్షేత్రం శబరిమలై యాత్ర కు బయలు దేరేందుకు అయ్యప్ప భక్తులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎలిజాల యాదగిరి గురుస్వామి 39 వ సారి మాలధారణ చేసి 65 రోజులు దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై యాత్రకు ఇరుముడి కట్టుకుని ఎలిజాల యాదగిరి గురు స్వామి ఆధ్వరంలో పలువురు అయ్యప్ప స్వాములు బయలు దేరారు. ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమానికి ముఖ్య అతిధిగ బాలానగర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ టి. నరసింహ రాజు హాజరయ్యారు. ఇరుముడిలో ముద్రం, టెంకాయ, ఆవు నెయ్యి వంటివి వస్తువులు ఇరుముడిలో ఏర్పాటు చేసుకుని స్వాములు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ జవహార్ నగర్ కాలనీలోని శీతలాదేవి, కాళికాదేవి, దుర్గాదేవి ఆలయంలో ప్రధాన ఆలయ అర్చకులు దోర్భల కాశీనాథ్ శర్మ అయ్యప్ప స్వామితో పాటు మరికొందరు అయ్యప్ప స్వామి మండల దీక్ష పూర్తైన సందర్భంలో దేవస్థానంలో ఇరుముడి కట్టుకుని భక్తిశ్రద్ధలతో శబరి యాత్ర ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి శ్రీహరి చారి, శ్రీనివాస్ చారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 16(ప్రజా జ్యోతి):**



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న పనులు, వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజుల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి కిటికీలు, వెంటిలేటర్లకు దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారంతో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పెట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనీ ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే , రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకుని బియ్యం నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడికి సరఫరా చేస్తున్న బాలామృతం , బియ్యం తదితర వాటిని ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అంగన్వాడి టీచర్ కు కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా పర్యటించి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్, మీనపల్లి పంచాయతీ కార్యదర్శి గీత లు ఉన్నారు.

## ప్రజా, బహుజన కళాకారుడు ప్రభాకర్ మృతి తీరని లోటు

**-ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ**

**రాయపోల్ /దౌల్తాబాద్ జనవరి 16 ప్రజా జ్యోతి:**



ప్రజాబహుజన కళాకారుడు గంగధారి ప్రభాకర్ మృతి తీరని లోటని ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు మాషార్జీ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రజా,బహుజన కళకారదు గంగాధరి ప్రభాకర్ సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సంతాప సభకు విచ్చేసిన అతిధులు ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాష్టార్జీ మాట్లాడుతూ గంగాధరి ప్రభాకర్ తమ వెంట అనేక కళ ప్రదర్శనలు ప్రదర్శించాడని నేను చదువుకొనుబొత అనే నాటికలో నృత్య గానం చేశాడన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దొపిడి,పీడన,అన్యాయం అసమాతలకు వ్యతిరేకంగా ప్రభాకర్ ప్రజా చైతన్యం కొనసాగించాడన్నారు.ప్రభాకర్ తమ్ముడు మహేందర్ సమాజ మార్పుకు జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడన్నారు.ప్రభాకరన్ కుటుంబానికి అండగా నిలువాలన్నారు. ఈ సంతాప సభలో బొల్లం రాజేష్ ప్రభాకర్ పై పాడిన పాటలతో బంధు మిత్రులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల త్యాల నర్సింలు, మన్ కీ బాత్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, మిరుదొడ్డి జర్నలిస్ట్ కె.మహేష్, ప్రభాకర్ తమ్ముడు మహేందర్, బహుజన నాయకులు జంగం రాజేశ్వరరావు, కళాకారుడు తుడుం స్వామి, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం అత్యవసర సమావేశం

- ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు వార్డు సభలు నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులు ఎన్నిక
- వార్డు ప్రజలందరూ విధిగా పాల్గొనాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్

**హుస్నాబాద్, జనవరి 16 (ప్రజా జ్యోతి):**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం పురపాలక సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24వ తారీఖు వరకు జరిగే వార్డు సభలలో కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు అందరు కలిసి ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు, కొత్త రేషన్ కార్డులు మంజూరు వార్డు సభ ద్వారా ఎన్నిక జరుగుతుందని కావున వార్డు సభలో ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు. దీనిలో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇవ్వాలని కోరడం జరిగింది. పట్టణంలో చాలామందికి రేషన్ కార్డులు అప్లికేషన్ పెట్టుకున్న ఈ లిస్టులో రాలేని వారు మున్సిపల్ కార్యాలయంలో తమ అప్లికేషన్ పెట్టుకోవాలని కోరారు. నిరుపేదలైన




ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హత ఉన్నవారికి అందరికీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ లు కొంకటి నళిని దేవి, బోజు రమా దేవి, కోమటి స్వర్ణ లత, పెరుక భాగ్యరెడ్డి, చిత్తారి పద్మ, మ్యదరబోయిన వేణు, గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, భూక్య సర్వజన, జనగామ రత్నమాల, వల్లపు రాజు, బొజ్జ హరీష్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అనుమానస్పదంగా మృతి



**సంగారెడ్డి జనవరి 16 (ప్రజాజ్యోతి)**
రాయికోడ్ మండల సంగాపూర్ గ్రామ శివారులో గల వ్యవసాయ బావి లో 11 ఏళ్ల బాలిక అనుమానాస్పదంగా స్థితిలో మరణించిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన మధు గడ్డ సతీష్ భార్య అనిత కూతురు వైష్ణవి గా గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. అదే గ్రామానికి చెందిన ఎరుకల అనితను సతీష్ 12 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది. వారికి ఇద్దరు కూతుర్లు ఉండగా చిన్న కూతురు ఇటీవల మరణించగా, పెద్ద కూతురు వైష్ణవి బావిలో అనుమానస్పద స్థితిలో మరణించిందని ఎస్ఐ నారాయణ తెలిపారు. నా మనుమరాలి మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేస్తూ నానమ్మ మధుగడ్డ సమ్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఉపాధి హామి,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని



- ఆర్డీఓ కార్యాలయం ముందు దళిత బహుజన ఫ్రంట్ నాయకులు ధర్నా.
- భూ నిర్వాసితుల బాధలపై ప్రభుత్వం స్పందించకుంటె ఉద్యమాన్ని ఉధృతం చెస్తాం.
- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్

**రాయపోల్ జనవరి 16 ప్రజా జ్యోతి:**
మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఉపాధి హామి పథకం పనులు చూపించాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప చేయాలని, అర్ అండ్ ప్యాకెజిని అమలు చేయాలని అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని డిమాండ్ చెస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువారం గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అర్డిఓకు వినతిపత్రం సమర్పించి చర్చించి పనికి దరఖాస్తులు ఇచ్చారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు భూ సేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం అర్ అండ్ అర్ ప్యాకెజి అందని కుటుంబాలకు అందివ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు600 మందికి అర్ అండ్ ప్యాకేజీ అమలు చెయలేదన్నారు.దాదాపు 800 మంది ఒంటరి మహిళలకు అర్ అండ్ అర్ ప్యాకెజి అమలు చేయకుండా గత ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చెస్తున్నాయన్నారు. 1000 మంది నిర్వాసితులకు ప్లాట్లను కేటాయుంచలేదని,400 మందికి ప్లాట్ లకు పొజిషన్ చూపించలేదన్నారు .మరో 400 ఎకరాలకు నష్టపరిహారం నేటికి అందించలేదన్నారు.. 18 సంవత్సరాలు నిండిన కొంత మంది వయోజనులకు సైతం అర్ అండ్ అర్ ప్యాకెజిని అమలుచేయలేదన్నారు. 123 జిఓ ప్రకారం బలవంతంగా భూములు స్వాధీనం చెసుకున్నప్పటికి రైతులకు రుణమాపి అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం స్పందించ కుంటె ఉద్యమాన్ని ఉధృతం చెస్తామని హెచ్చరించారు. ఎర్రవల్లి పంచాయతీ కార్యదర్శి కి పనికి దరఖాస్తు ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా అనంతరం నిర్వాసిత కాలనీలో ని ఎర్రవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామికి డిబిఎఫ్ అధ్వర్యంలో 91 మంది కూలీల సంతకాలతో పని కి దరఖాస్తు లు సమర్పించారు. జాబ్ కార్డు లు మా వద్ద మా పనులు ఎక్కడపనులు కల్పించాలని,ఇందిరమ్మ అమృత భరోసా పథకం కింది నిర్వాసితులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలని, అర్ అండ్ ప్యాకేజి అమలు చెయాలని నినాదాలు చేశారు(గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ఏర్రవల్లి ,సింగారం, వేములఘట్, ఏటిగడ్డ కిష్టాపూర్ ,కిష్టాపూర్ తండా, పల్లె పహడ్, నగరం,నగరం తండా, రాంపూర్, లక్ష్మాపూర్, బాపన్ బంజేరు పల్లి గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులైన కూలీలకు జాబ్ కార్డులు ఉన్నప్పటికి గత 5 సంవత్సరాలుగా పనులు చూపించకపోవడం వలన ఇబ్బంది పడుతు న్నారన్నారు. వేరు వేరు మండలాలకు,భవన నిర్మాణ పనులకు గజ్వేల్ అడ్డాకు వెళ్ళి పనులు దొరకక అర్థాకాలితో అలుమటిస్తున్నారని ఆవెదన వ్యక్తం చేశారు..ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని కోరారు. నిర్వాసితుల సమస్యల పై ప్రభుత్వం స్పందించకుంటె త్వరలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వాసితులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు

- అద్దాల మందిరం వద్ద నెల రోజుల పాటు జరిగిన పూజలు



**రాయపోల్ జనవరి 16 ప్రజా జ్యోతి**
ధనుర్మాసం శుభ సందర్భంగా నెల రోజుల పాటు అద్దాల మందిరం వద్ద పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం చివరిరోజు సందర్భంగా గురువారం నాడు సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ నామమే శాశ్వతం అన్నారు. రామకోటి రామనామాన్ని లిఖించడానికి భక్తులు కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. చివరికి నీడలా మనకు తోడుండేది రామ నామం ఒకటే అన్నారు.

## బాధితుడికి సెల్ ఫోన్ అందజేత

**- ఫోన్ పోతే డోంట్ వర్రీ అంటున్న జగదేవపూర్ పోలీసులు**




**జగదేవపూర్:జనవరి16(ప్రజాజ్యోతి)**

పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి గురువారం అందజేశారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం జగదేవపూర్ గ్రామానికి చెందిన Dr. యాదగిరి (శైలజగిరి హాస్పిటల్) గారు గత నెల క్రితం తేది: 16-12-2024 రోజు, తన యొక్క IPhone-11 సెల్ ఫోను, బస్వాపూర్ గ్రామంలో పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవ్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సాంకేతిక విభాగంకి చెందిన కానిస్టేబుల్ జి. నాగరాజ్ -9630(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి సెల్ ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్, ఇతర వివరాలు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఫ ఫోన్ బాధితుడు డా. యాదగిరి గారు పోలీస్ లను అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జగదేవపూర్ పోలీస్ లు సూపర్ అని కొనియాడారు.

## రామ నామాలు లిఖించిన రామభక్తుడు వేణు మృతి

**- వీరి మరణం బాధాకరం: సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**




**రాయపోల్ జనవరి 16 ప్రజా జ్యోతి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన గౌరిశెట్టి వేణు మరణం తీరనిలోటు అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితమే లక్షల సంఖ్యలో రామనామాలను భక్తితో లిఖించి రామకోటి సంస్థకు అందించిన మహాభక్తుడని కొని యాడారు. ఇలాంటి భక్తున్ని కోల్పోవడం భక్త సమాజానికి తీరనిలోటు అన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- ఎస్సై విక్కుర్తి రఘుపతి**

**రాయపోల్ జనవరి 16 :**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలోని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతిఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి వాహనదారులకు ఆటో డ్రైవర్లకు వ్యాపారస్తులకు మండల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగారాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు.నాలుగు చక్రాల వాహన దారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగరానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.




నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు, ఆటోలలో పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోవద్దని తెలిపారు. రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఏఎస్సై దేవయ్య పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు ఉన్నారు.

# వాహనదారులకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**- హుస్నాబాద్ ఏఎస్ఐ సుధాకర్**

**హుస్నాబాద్, జనవరి 16 (ప్రజా జ్యోతి):**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హుస్నాబాద్ ఏఎస్ఐ సుధాకర్, సిబ్బందితో కలిసి గురువారం పట్టణంలో మార్కెట్ వద్ద వాహనదారులకు, యువకులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని సూచించారు. వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.




# మానవత్వాన్ని చాటిన హుస్నాబాద్ పోలీసులు

**- మూడు రోజులుగా రోడ్డుపై పడి ఉన్న వృద్ధురాలు**

**- సొంత ఖర్చులతో స్వగ్రామానికి చేర్చిన పోలీసులు**

**హుస్నాబాద్, జనవరి 16 (ప్రజా జ్యోతి):**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గత మూడు రోజులుగా వృద్ధురాలు చలికి వణుకుతూ ఎండకు ఎండుతూ కన్న కొడుకు కోసం రోధిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు సొంత ఖర్చులతో స్వగ్రామంకు పంపి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే 70 పైచిలుకు వయసున్న ఈ వృద్ధురాలి పేరు వడ్లకొండ కొమురవ్వ భీమదేవరపల్లి మండలం బొలోనిపల్లికి చెందిన వృద్ధురాలు మూడు రోజులుగా రోడ్డుపైనే వుంటూ పలు అవస్థలు పడుతుంది. తిండి తిప్పలు లేకపోవడంతో అక్కడే నీరసంగా పడి వుంటుంది. కొమురవ్వకు ఒక కొడుకు, యిద్దరు బిడ్డలు వున్నారని, తన కొడుకు చేయి చేసుకోవడంతో అలిగి యిల్లు వదిలి వచ్చినట్లు చెబుతుంది. హుస్నాబాద్ లోనే తన కొడుకు ఐలయ్య సూతారి పని చేస్తాడని తనకు వ్యవసాయ భూమి వుందని కొమురవ్వ వెల్లడించింది. స్థానికులు ఆకలితో అలమటిస్తున్న కొమురవ్వకు భోజనం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు..తన కొడుకు కొట్టాడని అలిగి యింటి నుంచి ఆటోలో వచ్చానని చెబుతుంది. ఐతే వృద్ధురాలు పడుతున్న అవస్థలు చూసిన స్థానిక కౌన్సిలర్ గూళ్ళ రాజు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన గాంధీ చౌరస్థకు చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ మొగిలి నాయక్, కానిస్టేబుల్ దూద్య నాయక్ లు తమ స్వంత డబ్బులతో వృద్ధురాలు కొమురవ్వను స్వస్థలానికి ఆటోలో పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో స్థానికులు శెభాష్ పోలీసు అంటూ అభినందించారు.

# బాల్య వివాహంపై పోలీసుల విచారణ

**-కేసు నమోదు చేసిన కరన్ కోట్ పోలీసులు**

**- వివరాలను వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి**

**తాండూర్ జనవరి 16 ప్రజా జ్యోతి:-**

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో గత మూడు నెలల క్రితం జరిగిన బాల్య వివాహంపై కరన్ కోట్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చైల్డ్ లైన్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత ఏడాది అక్టోబర్ 24న బాల్య వివాహం జరిగిందనే సమాచారంతో స్మైల్ ఆపరేషన్ టీమ్ బృందం సభ్యులు ఎస్సై మహిపాల్ రెడ్డి, చైల్డ్ లైన్ ప్రతినిధులు నరేష్ కుమార్,చంద్రప్పలతో కలిసి గ్రామంలో విచారించగా స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పదిహేను ఏండ్ల బాలికతో కడప జిల్లా పులివెందుల అమ్మకాపల్లి గ్రామానికి చెందిన సాయి కుమార్ రెడ్డి 26 సంవత్సరాల వ్యక్తితో బాల్య వివాహం జరిపించినారని వెల్లడించారు. అట్టి విషయం తెలుసుకున్న స్మైల్ ఆపరేషన్ టీం బృందం సభ్యులు బాలిక ఇంటిలోని కుటుంబ సభ్యుల వద్దనుంచి వివాహానికి సంబంధించిన ఫోటోలు సేకరించామని వివరించారు. బాల్య వివాహం



పై కేసు నమోదు చేసిన కరన్ కోట్ పోలీసులు విచారణ చేపట్టామని చెప్పారు.

# వ్యవసాయం వ్యవసాయేతర భూములను పరిశీలించిన తహశీల్దార్ వెంకటేష్





**బషీరాబాద్ జనవరి 16 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామంలో గురువారం రోజు తహశీల్దార్ వెంకటేష్ వ్యవసాయం మరియు వ్యవసాయేతర భూములను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భం లో తహశీల్దార్ మాట్లాడుతూ రైతు భరోసా,రేషన్ కార్డు పథకాలకు ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి మరియు క్షేత్రస్థాయిలో పొలాలకు వెళ్లి సర్వే చేయడాని ఆరు టీములుగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం సాగుచేసే భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు.దాని ప్రకారమే క్షేత్రస్థాయిలో వెళ్లి పొలాలను పరిశీలించి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు గ్రామాలలో రేషన్ కార్డు లేని వారి ఇంటికి వెళ్లి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, సర్వేర్ ప్రభాకర్, గోవింద్, సెక్రెటరీ,హనుమంతు, నగేష్, చంద్రశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ దేవస్థానం వద్ద ప్లాస్టిక్ ఇస్తారు వివారించే విషయమై



**కుత్బుల్లాపూర్ జనవరి 16(ప్రజా జ్యోతి )**

మందిరం వద్ద వచ్చే భక్తులకు స్థానిక వ్యాపారస్తులు విషపూరితమైన ప్లాస్టిక్ ఇస్తారు ఇచ్చి పర్యావరణ కాకుండా వారి ఆరోగ్యాలు చెడ గొడుతున్నారని ఇట్టి విషయమై స్థానికంగా ఉండే జూనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిమోదుగ, అరటి, ఇస్తరాకులు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని లేని చో స్టీల్ ప్లేట్లు పింగాని ప్లేట్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది తాను, ఈఓ,స్పందిస్తూ స్థానిక నాయకులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది డ్యాం వద్ద ఈతరాణి వారు ఎంతో మంది మరణిస్తున్నారని దానికి ఒక బ్యానర్ ఏర్పాటు చేసి ఈతరాని వారు నీటిలో దిగరాదని ఈత ఒక సాధన అని కూడా అక్కడ బ్యానర్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉండే నాయకులతో పాటు రవి యాదవ్ రాములు ముదిరాజ్ యోగేష్ శంకర్ పాల్గొన్నారు.

# ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయానికి రూ. 1,00,116 ల చెక్కు

**- అందజేసిన పుప్పాల అజయ్ కుమార్**

**కూకట్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రలోని ప్రముఖ దివ్య క్షేత్రం అయిన ద్రాక్షా రామం భీమేశ్వర స్వామి మందిరం లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాచిగూడ నివాసి సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ మాణిక్యాంబ దేవి సమేత శ్రీ వారి వద్ద భక్తుల అన్నదానం కోసం రూ.1,00,116 లు ఉదార స్వభావంతో విరాళం అందించారు. ఈ నేపథ్యంలో ఆలయ సూపరింటెండెంట్ వెంకన్నబాబు కు చెక్కును అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. భీమేశ్వర స్వామివారి కృపా కటాక్షాలు పుప్పాల అజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆ భగవంతుడు అండగా ఉంటాడని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆలయ ఈవో వెంకన్నబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారి మణికంఠ, వేణుగోపాల్, మార్షల్ తెలంగాణ అసెంబ్లీ, సినీ నటులు రామజగన్, మురళీకృష్ణం రాజు, లయన్స్ క్లబ్ బంజారా సభ్యులు సంజయ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, పిలుపు మేరకు లక్ష డప్పు లు వేల గొంతులు ప్రదర్శనల



**దుబ్బాక,ప్రజాజ్యోతి:**

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 18 వ తేదీన శనివారం రోజున ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, పిలుపుమేరకు లక్ష డప్పు లు వేల గొంతులు ప్రదర్శనతో డప్పు కళాకారులతో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు ర్యాలీ కళా ప్రదర్శన కళాకారులచే దుబ్బాకలో ర్యాలీ ఉంటుందని అన్నారు దుబ్బాక మండల లోని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మాదిగలు డప్పుతో రాగలరని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అందరు తప్పకుండా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు స్వామి, ఈ ఎస్ ఆర్ ఉపాధ్యక్షులు బెల్ల రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఎస్ పి నాయకులు దుబ్బాక బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు రాజమల్లు, ఇస్తారు గల యాదగిరి, చెక్కపల్లి రాజేందర్, సారంపల్లి లింగయ్య, బెల్ల దుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు



**జగదేవపూర్ :జనవరి16(ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండలంలోని అలిరాజ్ పేట్ గ్రామంలో రైతు భరోసా పథకం లో సాగుకు యోగ్యం కానీ భూములను వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ సిబ్బంది చేస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ను మండల తాసిల్దార్ కృష్ణమోహన్ మరియు మండల వ్యవసాయ అధికారి వసంతరావులు సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం భూభారతి లోని పోర్టల్ లోని సాగుకు యోగ్యమైన భూములు కి మాత్రమే ఇవ్వటం జరుగుతుందన్నారు. వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ సిబ్బంది రెవెన్యూ గ్రామాల వారీగా సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించి 21 నుండి 24వ తేదీ వరకు జరుగు గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని 6 క్లస్టర్ల లో 6 గ్రూపులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్నారని ఈనెల 20వ తారీఖ్ కు ఫీల్డ్ వెరిఫికేషన్ ముగుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపాధి హామీ అసిస్టెంట్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కవిత, రెవిన్యూ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కొత్త రేషన్ కార్డుల ఎంక్వయిరీ

**– పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్**



హుస్నాబాద్ జనవరి 16 ( ప్రజా జ్యోతి ) :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలో కొనసాగుతున్న కొత్త రేషన్ కార్డుల ఎంక్వయిరీ ని గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్ పర్యవేక్షించారు.కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారుల వివరాలు సేకరించారు. ప్రస్తుత లిస్టులో పేరు రానివారు మున్సిపల్ కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శంకర్, వార్డు ఆఫీసర్ శారద తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షునికి ఘనంగా సన్మానం



కుల్కచర్ల జనవరి 16 (ప్రజా జ్యోతి)

కుల్కచర్ల మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కొమ్ము శ్రీనివాస్ ను మండల దళిత సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ మండల కోశాధికారి శివుని సుక్కయ్య ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇంచార్జ్ వెంకట రాములు సలహాదారులు నాగని ఎల్లయ్య దళిత సంఘాల అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వడ్ల సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొల్చారం (ప్రజాజ్యోతి )జనవరి 16:



మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల సతీష్ తండ్రి వడ్ల నారాయణ గత నెలలో మరణించిన విషయం తెలిసి గురువారం నాడు ఎనగండ్ల గ్రామానికి వెళ్లి వారి కుమారుడు సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవితేజ, మన్నకిష్టయ్య, భూపాల్ రెడ్డి. మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు వ్యసనాలకు బానిస కాకూడదు మిని స్టేడియం నిర్మాణం ఏర్పాటు కు కృషి చేస్తాం





**– భవిష్యత్ లో ముందుకు సాగాలి**
**– మండల అభివృద్ధికి కృషి చేస్తా, క్రీడలలో గెలుపు ఓటములు సర్వ సహజం**
**– ప్రతి క్రీడాకారుడు గెలవాలనె తపనతో పోటీపడాలి**
**– మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నైపుణ్యం కలిగిన యువతకు స్ఫూర్తి**
**– గెలుపే ద్యేయంగా కృషి చేయాలి,చైర్మన్ సుహాసిని రెడ్డి**
**– సమాజంలో మార్పు కోసం ఏకాగ్రత కావాలి**
**– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 16

క్రీడలలో గెలుపు ఓటములు సర్వ సహజమని ప్రతి క్రీడాకారుడు గెలుపు ధీమాతోనే పోటీ పడాలని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో రంగంపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలు గురువారం నాడు ఘనంగా ముగిసాయి సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆర్ పి ఎల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రీమియర్ లీగ్ సీజన్ 4 జూనియర్స్ ఎనిమిది జట్లు సీనియర్ టీం నాలుగు జట్లుగా ఏర్పడి ఈ క్రికెట్ పోటీలో పాల్గొన్నాయి .ఐదు రోజులపాటు సీనియర్ జూనియర్ జట్లు పోటీ పడగా చివరగా రెండు జట్లు ఫైనల్ పోటీలో నిలిచాయి ఫైనల్లో విన్నర్ రన్నర్ విజేతలకు బహుమతులు అందజేయడానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ట్రోఫీలను అందజేశారు ఫైనల్ మ్యాచ్ లో బండి రాజు జట్టు ఉసికె రాజు జట్టు పోటీ పడగా బండి రాజు జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు కీర్తిశేషులు మద్దెల దశరథం జ్ఞాపకార్థం వారి కుమారులు నవీన్, ప్రవీణ్ ల సహకారంతో ట్రోఫీలను అందజేయగా విన్నర్ ప్రైజ్ మనీ 20 వేలు రూపాయలు,రన్నర్ ప్రైజ్ మనీ 10 వేలు రూపాయల నగదు బహుమతిని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆర్ పి ఎల్ మేనేజ్మెంట్ కు పదివేల రూపాయల నగదును అందజేశారు. అలాగే వంజరి నర్సింగరావు సహకారంతో భోజన సౌకర్యం కల్పించారు. అంతకుముందు ఇరు జట్లకు డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్ టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, మాజీ ఎంపీటీసీ మాధవి రాజా గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అల్లి చందు, గ్రామ కమిటీ అధ్యక్షులు గొండ కృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ గోపి గారి దుర్గేష్ గౌడ్, నాయకులు కంచర్ల నాగరాజు, కొమ్ముల రవీందర్ గౌడ్, శ్రీశైలం, బండి మల్లేశం, అంజాగౌడ్, జనార్ధన్ రెడ్డి, గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, విజయ్, సాజన్, సాయ గౌడ్, జయరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**– ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్.**




నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు,మురికి కాలువల, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ మున్సిపల్ కమిషనర్ జె.జెగ్జీవన్ కు పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయా వార్డులలో పెండింగులో ఉన్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులు త్వరగా చేయాలని, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, "నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలోని వార్డులు, కాలనీలు, పారిశుద్ధ్య పనులు, సౌకర్యాలు కల్పించడం లో నారాయణఖేడ్ మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కొందరు వార్డు కౌన్సిలర్లు విఫలమయ్యారు,అని అన్నారు.

## సర్వే అమౌంట్ ఖాతాలో జమ చేయండి సీపీఓ ను కలిసిన ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు

మెదక్ (ప్రజాజ్యోతి )



మెదక్ జిల్లా శాఖ ఉపాధ్యాయులకు రావలసిన సీస్ హెచ్ టిఓ హెచ్ సర్వే అమౌంట్ విషయమై జిల్లా సీపీఓ ఎం . బద్రినాథ్ ని గురువారం కలిశారు . జిల్లా శాఖతో ఇంటింటి సర్వేలో 1852 మంది ఎన్యుమరేటర్లు,200 సూపర్వైజర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారికి రావలసిన పెండింగ్ రూపాయలు 209,20000/- ఈ కుబేర్లో గవర్నమెంట్ పెండింగ్ అప్రూవల్ ఉందని ఇట్టి విషయాన్ని కలెక్టర్ కు కూడా తెలియజేశామన్నారు . జిల్లా సిపిఓ అకౌంట్లో జమ కాగానే 21 మండలాల మండల అధికారులకు నాలుగు మున్సిపాలిటీ కమిషనర్ ల అకౌంట్లో జమ చేస్తామని వారి ద్వారా సంబంధిత ఉపాధ్యాయులకు సూపర్వైజర్ల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. సిపిఓ ను కలిసిన వారిలో టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి సహదేవ్ అల్లాదుర్గ్ మండల నాయకులు నాగభూషణం ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, జనవరి 16 ప్రజా జ్యోతి

ప్రభుత్వ సంక్షేమ పథకాలైనరైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇతర పథకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైనవారి జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం బిజినపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనం మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏవోలు,గ్రామ కార్యదర్శులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా బిజినపల్లి మండలం లోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా మండల, గ్రామ స్థాయి అధికారులు కృషి చేయాలని, ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్ధి దారులకు ప్రభుత్వ పథకాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన రబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ



ఇండ్లు,రేషన్ కార్డుల కొరకు వచ్చిన అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు నేటి నుంచి 20 తేది వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాను రూపొందించాలన్నారు.గ్రామస్థాయి కమిటీలోని సభ్యులు ప్రభుత్వ నియమావళిని అనుసరించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని కార్యదర్శులను మండల స్థాయి కమిటీ సభ్యులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో బిజినపల్లి మండల ప్రత్యేకాధికారి,తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# మాల్ లో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు

- మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆర్థిక సహకారం
- విగ్రహాల ఏర్పాటుకై శ్రీనివాస్ లక్ష ముప్పై వేల ఆర్థిక చేయూత
- విగ్రహాల ఏర్పాటుకై హర్షం వ్యక్తం చేసిన స్థానిక నాయకులు

యాచారం, జనవరి 16 (ప్రజాజ్యోతి):



అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటుతో అట్టడుగు వర్గాల కోసం మహనీయులు చేసిన కృషి మరింత వ్యాప్తి చేసేందుకై దోహదపడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మాల్ గ్రామపంచాయతీ పరిధిలో మహోన్నత వ్యక్తులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటుకై దాత మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ భారీగా ఆర్థిక చేయూత అందించారు. విగ్రహాల కోసం శ్రీనివాస్ లక్ష 30 వేల రూపాయలను అందజేశారు. విగ్రహాలను ప్రతిష్టించడానికి వెల్దండ నుంచి మాల్ కు తీసుకొచ్చారు. శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఏర్పాటు శుభపరిణామం, అభినందనీయమని పలువురు స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, అధ్యక్షులు చిన్నోళ్ల మల్లేష్, సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, విగ్రహాల కమిటీ అధ్యక్షులు మందలింగం, మాజీ వార్డు సభ్యులు గడుగుంట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం





**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూలు, జనవరి 16 ప్రజా జ్యోతి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమేనని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. బదిలీపై వెళ్లిన అదనపు కలెక్టర్ సీతా రామారావు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని గురువారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలి సర్వసాధారణమని ఈ విషయంలో వారు ఏ ప్రాంతానికి బదిలీపై వెళ్లిన తమకంటూ ఒక గుర్తింపును,ఒక మంచి పేరును సంపాదించుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పనిచేసి బదిలీపై వెళ్తున్న సీతారామారావు జిల్లాకు విశిష్ట సేవలు అందించారని,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధుల తో కలిసి అనేక ప్రజాసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారని, ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలలో జిల్లా అధికార యంత్రాంగతో మమేకమై పనిచేశారని అభివృద్ధి, రెవెన్యూ అంశాలు ధరణి వంటి ఫిర్యాదుల పరిష్కారానికి కృషిచేశారని శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అధికారులతో అహర్నిశలు శేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అరుణ రెడ్డి, యాదగిరి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.అమరేందర్

నాగర్ కర్నూల్,జనవరి 16 (ప్రజా జ్యోతి)



నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)డి.అమరేందర్ గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కలెక్టర్ బాధావత్ సంతోషం సంతోష్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నల్గొండ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేసి జిల్లాకు అదనపు కలెక్టర్ గా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు.

## గోమాతను పూజించడం అంటే సకల దేవతలను పూజించడం

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి,**

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 16:



ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే సునితా లక్ష్మా రెడ్డి వారి స్వగ్రామమైన గోమారంలో గంగి రెద్దుల వారికి ఆవును దానం చేయడం జరిగింది, ఈ సందర్భం గా సునితారెడ్డి మాట్లాడు తూ గోవు సకల దేవతా స్వరూపం, సమస్త దేవతలంతా గోవులోనే కొలువై ఉంటారని ఈ కారణంగానే గోమాతను పూజించడం వల్ల సకల దేవతలను ఆరాధించిన ఫలితం దక్కుతుందని, శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు కన్న తల్లి తరువాత మాతగా పిలుచు కునేటటు వంటి ఏకైక జీవి గోవు ఒక్కటే అని అన్నారు.

## సింగోటం రథోత్సవానికి భారీ బందోబస్తు

**-డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ యాదవ్**

నాగర్ కర్నూల్, జనవరి 16 ప్రజా జ్యోతి



దక్షిణ తెలంగాణలో రెండో యాదాద్రిగా పేరు గాంచిన కొల్లాపూర్ మండలం సింగో పట్నం (సింగోటం) శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. రథోత్సవం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నాగర్కర్నూల్ డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ బందోబస్తులో నలుగురు సీఐలు,20 మంది ఎస్సైలు,200 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు.రథోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాలలో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలి రానున్నారని రథోత్సవంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని డిఎస్పీ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.రాయలసీమ నుంచి రథోత్సవానికి నదిపై మరబోట్లలో వచ్చే భక్తులకు సోమశిల, మంచాలకట్ట పుష్కర ఘాట్ల వద్ద పోలీస్ సిబ్బందిని పహారా కోసం నియమించామని,మర బోట్లలో సామర్థ్యానికి మించి భక్తులను తరలించకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని,నది పై మరబోట్లలో దాటే భక్తుల వివరాలు రెవెన్యూ సిబ్బంది నమోదు చేసుకుంటారని డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ వివరించారు.

## క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### - మెదక్ ఆర్డీవో రమాదేవి

మెదక్ (ప్రజాజ్యోతి )



జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకం గా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి గురువారం నాడు క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖ కు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, జనవరి 16 ప్రజా జ్యోతి



అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళు,రైతు భరోసా, రేషన్ కార్డుల పై జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు కావాలని జర్నలిస్టుల నుంచి వినతులు వస్తున్నాయని, ప్రభుత్వం పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. కాగా జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని మాట్లాడిన తొలి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అని పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆశ్వత్థ పత్రంపైన వేసిన బహ్మానందం చిత్రం అతనికి కలిసి బహుకరించిన లీఫ్ ఆర్టిస్ట్ శివ

నారాయణఖేడ్:



హైదరాబాద్ లోని హాస్య నటుడు బ్రహ్మానందం గారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఖేడ్ లీఫ్ ఆర్టిస్ట్ అశ్వత్థ పత్రంపైన శివ వేసిన బహ్మానందం చిత్రం గురువారం బహుకరించడం జరిగింది . అనంతరం బ్రహ్మానందం మాట్లాడుతూ ఇటువంటి లీఫ్ పైన చిత్రాల వేయడం చాలా అరుదైన విషయమని, నా చిత్రానికి నాకు ఇవ్వడం చాలా ఆనందదాయకమని లీఫ్ ఆర్టిస్ట్ శివని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందులో శివ కుమార్ వడ్ల పవన్, నవీన్, బాలు, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి 100 వ జన్మ దినోత్సవ వేడుకలు

కొడంగల్ జనవరి 16 ప్రజా జ్యోతి న్యూస్

శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు కోడంగల్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ సత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా 100 వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు . శ్రీ సత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి సత్య సాయి బాబా వారి యొక్క దివ్య ప్రవచనములను మననం చేసుకున్నారు . అనంతరం కీర్తనలతో భజనలతో సత్య సాయి బాబా ను సేవించారు అనంతరం కోడంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో అన్నప్రసాద వితరణ గావించారు. శ్రీ సత్య సాయి బాబా తాండూర్ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జగదీష్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి గురువారం కొడంగల్ ఆర్టీసీ బస్టాండులో అన్న ప్రసాద వితరణ గావిస్తూ అదికూడా శ్రీ సత్యసాయిబాబా 100వ జన్మదినోత్సవం రోజే వందవ గురువారం అన్న ప్రసాద వితరణ గావించడం యాదృచ్ఛికంగా 100వ వారం కావడం ఎంతో సంతోషదాయకమని ఇలాంటి సందర్భం అరుదుగా వస్తుందని కొనియాడారు . సత్య సాయి బాబా 100 వ జన్మదినోత్సవ వేడుకల్లో కోడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , కొడంగల్ మున్సిపల్ కమిషనర్



బలరాం నాయక్ , కోడంగల్ ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ నరసింహారెడ్డి శ్రీ సత్య సాయి బాబా జన్మదినోత్సవ వేడుకలలో పాల్గొని అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి బాబా తాండూర్ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జగదీష్ సింగ్ ఠాగూర్ మరియు కొడంగల్ సత్య సాయి బాబా భజన మండలి సభ్యులు శ్రీనివాస్, దశరథ్ , బిచ్చయ్య గుప్తా , శివశంకర్ తదితర భజన మండలి సభ్యులు మరియు శ్రీ సత్య సాయి బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువను పెంపొందించుకోవాలి

- మొదటి బహుమతి స్పాన్సర్ నీలం రమేష్
- మొదటి బహుమతిగా రూ. 30 వేలు స్పాన్సర్
- విజేతలకు మొదటి బహుమతి అందజేసిన రమేష్

యాచారం, జనవరి 16 (ప్రజాజ్యోతి):

క్రీడాకారులు క్రీడల్లో మరింత రాణించేలా తన సహకారం క్రీడాకారుల వెన్నంటే ఉంటుందని మొదటి బహుమతి స్పాన్సర్ నీలం రమేష్ అన్నారు. మండల పరిధిలోని తాడిపర్తిలో సంక్రాంతి క్రీడల నేపథ్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో పలు జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నాయి. గురువారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో హోరాహోరీగా జరిగిన రసవత్తర పోటీలో రెబల్ రైడర్స్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుచుకుంది. నీలం రమేష్ తాను స్పాన్సర్ చేసిన రూ. 30 చెక్కును రెబల్ రైడర్స్ జట్టుకు ప్రదానం చేశారు.




అనంతరం రమేష్ మాట్లాడారు. యువత చదువుల పట్ల దృష్టి సారిస్తూనే క్రీడల పట్ల మక్కువ పెంచుకుని మరింత రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా భావించి క్రీడా స్ఫూర్తిని స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- రైతు నిరసన మహాధర్నాను జయప్రదం చేయండి

చేవెళ్ల జనవరి 17 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గురువారం చేవెళ్లలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో 6 గ్యారంటీలు రైతులకు ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతూ... రైతు భరోసా 15000 ఇస్తామని 12000 ప్రకటించడం ఏంటని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. రుణమాఫీ పై మంత్రులది తలో మాట అన్న విధంగా ప్రభుత్వ చిత్తశుద్ధి కొనసాగుతుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేయకపోగా, రైతు భరోసాలో కోతలు పెట్టడంపై ప్రభుత్వం రైతులను విస్మరిస్తుందని అందుకు నిరసనగా శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు సూచించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రంగారెడ్డి వికారాబాద్ ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు సామాజిక, ఆర్థికంగా దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తెలిపారు. అలాంటి రాష్ట్రం



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రియల్ ఎస్టేట్ రంగంలో కుదేలైపోయిందన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, షాబాద్ మాజీ ఎంపీపీ అవినాష్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, యువజన విభాగం అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు మల్లా రెడ్డి, నరహరి రెడ్డి, అంజన్ గౌడ్, శివా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి రవీందర్, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, ఆరిఫ్, నాయకులు కృష్ణ, శేఖర్ రెడ్డి, విఘ్నేష్ గౌడ్, మాధవ్ గౌడ్, మాధవ రెడ్డి, మాణిక్య రెడ్డి, మహేందర్, ఎల్లయ్య, రాజు, ఆసిఫ్, పృథ్వి, రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల19న శ్రీశ్రీశ్రీ గట్టు మైసమ్మ జాతర

**- ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**

ఈనెల 19వ తేదీన నిర్వహించే ఘట్కేసర్ గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లను మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే శ్రీశ్రీశ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవంచానియ సంఘటనలు జరకకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా ఉన్నత అధికారులతో చర్చించి ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా చూడాలని, పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలనీ సూచించడం జరిగింది. గొడవలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరుగకుండా పోలీస్ అధికారులకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగింది. ప్రజలు కూడా పోలీస్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు, ఆలయ అధికారులకు, ప్రతి ఒక్కరు సహకరించి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం



లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల్ యాదవ్, ఆలయ ఈఓ భాగ్య లక్ష్మి, కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, కడుపోలా మల్లేష్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ డైరెక్టర్ బొక్క జంగారెడ్డి, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రాయపోల్ జనవరి 16 ప్రజా జ్యోతి**

కుమ్మరి శాలివాహన సంఘం5 2025 నూతన సంవత్సర క్యాలెండర్ రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులు బొందుగుల షాదుల్లా అన్నారు. గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో శాలివాహన సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తులు అడుగంటి పోతున్నాయని విదేశీ సంస్కృతి వలన నగరీకరణ పేరుతో నగరీకరణ ప్రాచీన కాలం నుంచి మనుగడలో ఉన్న కులవృత్తులు కానరాకుండా పోతున్నాయని కుల వృత్తి మీద ఆధారపడిన వారికి జీవనోపాధి లభించక పట్టణాలకు వలసలు వెళ్తున్నారని మళ్లీ పూర్వ వైభవం తీసుకు వచ్చి కులవృత్తులకు ప్రభుత్వం అండగా నిలవాలని, హక్కులు, ఉపాధి కోసం కుమ్మరి శాలివాహన సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కుమ్మరి శాలివాహన సంఘం జిల్లా నాయకులు తిమ్మక్ పల్లి కుమ్మరి యాదగిరి,మండల యూత్ అధ్యక్షులు హనుమంత్ రాజు,ప్రధాన కార్యదర్శి రామారం స్వామి, కోశాధికారి ఆనాజీపూర్



కుమార్,యూత్ ఉపాధ్యక్షులు ఆనాజీపూర్ నాగరాజు, గౌరవ అధ్యక్షులు కుమ్మరి లింగం, మండల్ కార్యవర్గ సభ్యులు రాయపోల్ కనకరాజు, రామారం నర్సింలు, నాగరాజు, కనకయ్య,దుర్గయ్య ,కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలు

**- యువతలో స్నేహం, ఐక్యతను పెంపొందించేవి క్రీడలు క్రీడల నిర్వహణతో క్రీడాస్ఫూర్తి మరింత రెట్టింపవ్వాలి**

**- సంక్రాంతి నేపథ్యంలో నందివనపర్తిలో క్రికెట్ టోర్నమెంట్**

**యాచారం, జనవరి 16 (ప్రజాజ్యోతి):**

క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దేహదారుఢ్యం కలిగిస్తాయని క్రీడలతో క్రీడాకారుల క్రీడాస్ఫూర్తి మరింత రెట్టింపు కావాలని సీనియర్ క్రీడాకారులు జెనిగే శ్రీశైలం, బండి సర్దార్ అన్నారు. నందివనపర్తిలో గ్రామ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ లో అనేక జట్లు పాల్గొనగా వీక్షకుల, క్రీడాకారుల కోలాహలం నడుమ క్రీడోత్సవాలు ముగిశాయి. ఫైనల్ మ్యాచ్ లో బెంగాల్ టైగర్స్ జట్టు , రైజింగ్ స్టార్స్ జట్లు హోరాహోరీగా తలపడగా బెంగాల్ టైగర్స్ జట్టు రైజింగ్ స్టార్స్ జట్టుపై విజయం సాధించి విజేతగా నిలిచింది. విజేతలకు నగదుతో పాటుగా ట్రోఫీ అందించారు. టోర్నమెంట్ ప్రథమ బహుమతి జెనిగే శ్రీశైలం రూ. 15 వేలు , ద్వితీయ బహుమతి గ్రామ పోలీస్ ఆర్గనైజర్ టీమ్ రూ. 10 వేలు , తృతీయ బహుమతి బండి సర్దార్ రూ. 5 వేలు



అందించారు. తృతీయ బహుమతి ఛాంపియన్స్ జట్టుకు వరించింది. జెనిగే శ్రీశైలం, బండి సర్దార్ మాట్లాడారు. క్రీడల్లో క్రీడాకారుల క్రీడా నైపుణ్యాలు వెలుగు చూస్తాయని అన్నారు. క్రీడలు యువత మధ్య స్నేహ ఐక్యతను మెరుగుపరిచేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో జే. రమేష్, కే. కృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, శ్రావణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కాంగ్రెస్ కపట ప్రేమ

**- రైతులకు 15 వేలు రైతు భరోసా నిధులు వెయ్యాలి**

**- బిఆర్ఎస్ నాయకుడు కే.విగ్నేష్ గౌడ్**

**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):**



రైతుల పై కాంగ్రెస్ కపట ప్రేమ చూపిస్తుందని బిఆర్ఎస్ నాయకులు విగ్నేష్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం విగ్నేష్ గౌడ్ ప్రజా జ్యోతి విలేకరితో మాట్లాడుతూ..నేడు చేవెళ్ల నియోజక వర్గం లోని షాబాద్ మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన రైతు నిరసన మహా ధర్నాను కు చేవెళ్ల నుంచి పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలం చెందిందన్నారు. ఎన్నికల సమయంలో 15 వేలు రైతు భరోసా ఇస్తామని 12వేయిల ఇస్తాము అని ప్రకటించడం సిగ్గు చేటు అన్నారు. 2లక్షల రుణమాఫీ కూడా పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు నెరవేర్చు వరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎంబి చర్చ్ గ్రౌండ్లో ముగిసిన క్రీడా ఉత్సవాలు

**నాగర్ కర్నూల్. జనవరి 16 ప్రజా జ్యోతి**




జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చ్ ఆవరణలోని గ్రౌండ్ లో గత రెండు రోజులుగా చర్చ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడలు 15,16వ తేదీల లో మహిళలకు,చిన్న పిల్లలకు, యూత్ కొరకు నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభానికి ముందు ఎంపీ చర్చ్ ఆవరణలో చర్చి సంఘ పెద్దలు, సమన్వయకర్తలు చెట్లు నాటి క్రీడలను ప్రారంభించారు. క్రీడలలో భాగంగా మహిళలకు బైబిల్ క్విజ్, చిన్నపిల్లలకు రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్, యవ్వనస్తులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతి ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు ఏ.ప్రదీప్ కుమార్, ఈ ఐ.డాని, జయసింహ, డీజే జగదీష్ లు తెలిపారు. ఈ ఆటల పోటీలకు చర్చి చైర్మన్ పి.సంపత్ కుమార్, సెక్రటరీ విజయకుమార్,బి.సంపత్ కుమార్,ఇ.డి.జేమ్స్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఊపి క్రీడలను ప్రారంభించారు.

## నూతన ఎస్సైలను సత్కరించిన సిఐ

**ఘట్కేసర్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :**



ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న ఇంద్రారెడ్డి, మహేందర్ లు గత సంవత్సరం అక్టోబర్ నెల లో ఎస్సై ట్రైనింగ్ కు వెళ్లి శిక్షణ పూర్తి చేసుకొని తిరిగి గురు వారం ఎస్సైలు గా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ చేసిన ఇంద్రారెడ్డి, మహేందర్ ను ఘట్కేసర్ సిఐ పరుశురాం, డిఐ శ్రీనివాస్ లు సత్కరించారు. శిక్షణ సమయంలో ఉత్తమ ఔట్ డోర్, ఉత్తమ ఆల్రౌండర్, ఉత్తమ ఫైరర్ గా మూడు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై ఇంద్రారెడ్డిని శాలువాతో సత్కరించి, పూల మొక్క ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, శ్రీకాంత్, శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.